# ఆంధ్ర ప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ

## తాడేపల్లి, అమరావతి

**Dr.B.R.అంబేద్కర్ గురుకులాల్లో 5వ తరగతి నందు ప్రవేశము కొరకు ప్రకటన**

**Notification No.APSWREIS/2308989/2023, dated: 23.01.2024.**

**Dr.BRAG FIFTH CET – 2024**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న Dr.B.R.అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో (APSWREIS) 2024-25 విద్యా సంవత్సరమునకు గాను ప్రవేశ పరీక్ష ద్వారా 5వ తరగతి (ఇంగ్లీష్ మాధ్యమము) లో ప్రవేశమునకు బాలురు మరియు బాలికల నుండి దరఖాస్తులు తేదీ : **25.01.2024** నుండి **23.02.2024** వరకు ఆన్ లైన్లో సమర్పించుటకు గాను నోటిఫికేషన్ జారీచేయటం జరిగింది. ఇందుకు సంబంధించిన సమాచారం కొరకు Dr.B.R. అంబేద్కర్ గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయ అధికారులను (District Coordinators) లేదా Dr.B.R. అంబేద్కర్ గురుకులాల ప్రధానాచార్యుల (Principals) వారిని గాని సంప్రదించగలరు .

**అభ్యర్థులకు సూచనలు** :

I. **ప్రవేశమునకు అర్హత**:

- వయస్సు: ఎస్ సి (S.C) మరియు ఎస్ టి (S.T) విద్యార్థులు తేదీ 01.09.2011 నుండి 31.08.2015 మధ్య జన్మించిన వారై ఉండాలి. ఓ సి (O.C), బి సి (B.C) , ఎస్ సి కన్వెర్టెడ్ క్రిస్టియన్స్ (BC-C) విద్యార్థులు తేదీ 01.09.2013 నుండి 31.08.2015 మధ్య జన్మించిన వారై ఉండాలి.
- సంబంధిత జిల్లాలలో 2022-23 విద్యా సంవత్సరములో 3వ తరగతి మరియు 2023-24 విద్యా సంవత్సరములో 4వ తరగతి నిరవధికంగా ప్రభుత్వ లేక ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో చదువు పూర్తి చేసి ఉండాలి.
- **ఆదాయ పరిమితి**: అభ్యర్థి యొక్క తల్లి, **తండ్రి** / సంరక్షకులు సంవత్సరాదాయము రూ.1,00,000/- మించి ఉండరాదు.

II. **రిజర్వేషన్ వివరాలు**:

- అన్ని గురుకుల విద్యాలయాల్లో S.C-75%, BC-C (Converted Christians)-12%, S.T-6%, B.C-5% మరియు ఇతరులకు 2% సీట్లు కేటాయించబడినవి.
- ప్రత్యేక కేటగిరి (ప్రమాదకర కర్మాగారాల్లో పని నుండి తీసివేయబడ్డ పిల్లలు, జోగినులు., బసవిన్లు, ఆనాధలు, అత్యాచార బాధితులు మరియు సైనిక ఉద్యోగస్తుల పిల్లలు) **క్రింద** 15% సీట్లు కేటాయించబడినవి. అట్టి వారు సంబంధిత సర్టిఫికెట్ ను జతపరవలెను. వికలాంగులకు 3% సీట్లు కేటాయించబడినవి.
- ఏదైనా కేటగిరీలో సీట్లు భర్తీకాని యెడల, వాటిని SC కేటగిరి విద్యార్థులకు కేటాయిస్తారు .
- ప్రతి కేటగిరి నందు 3% సీట్లను సఫాయి కర్మచారి విద్యార్థులకు కేటాయించబడును.
- అంబేద్కర్ గురుకుల విద్యాలయాల వివరములు పట్టిక – A (Annexure – A) నందు ఇవ్వబడినవి.

<u>గమనిక</u>:

- పైన పొందు పరిచిన సమాచారంలో, ఇతర వివరముల కొరకు మీకు దగ్గరలో ఉన్న Dr.B.R. అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల జిల్లా సమన్వయ అధికారులను (District Coordinators) లేదా Dr.B.R. అంబేడ్కర్ గురుకులాల ప్రధానాచార్యుల (Principals) వారిని గాని సంప్రదించగలరు .
- ఏ సమయంలోనైనా admission **ప్రక్రియ** లో భాగంగా అవసరమైన మార్పులు చేయుటకు / రద్దు చేయుటకు సంపూర్ణ అధికారము Secretary, APSWREIS కు కలదు.
- హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకున్న తరువాత విద్యార్థి / **తల్లితండ్రులు** పరీక్ష కేంద్రమును స్వయంగా పర్యవేక్షించుకొని, తగిన రవాణా సౌకర్యాలు ఏర్పాటు చేసుకొనవలెను.
- పరీక్ష మొదలైన పది నిమిషాల తరువాత ఎట్టి పరిస్థితులలోను అభ్యర్థిని పరీక్షకు అనుమతించరు.
- పరీక్ష **కేంద్రానికి** అభ్యర్థి పరీక్ష ప్యాడ్, నీలి / నలుపు రంగు బాల్ పాయింట్ పెన్ తప్పక తీసుకొనివెళ్ళవలెను.

III. **<u>దరఖాస్తు చేయు విధానం</u>**:

- ఆసక్తి గల విద్యార్థులు <u>https://apbragcet.apcfss.in</u> ద్వారా ఆన్ లైన్లో మాత్రమే దరఖాస్తులు సమర్పించవలయును.
- తేదీ **25.01.2024** నుండి **23.02.2024** వరకు మాత్రమే ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించడము జరుగుతుంది. తేదీ **23.02.2024** తరువాత దరఖాస్తులు స్వీకరించడము జరగదు.
- విద్యార్థులు దగ్గరలోని ఏదైనా ఇంటర్నెట్ సెంటర్ ద్వారా గాని (లేదా) దగ్గరలోని Dr.B.R.అంబేడ్కర్ గురుకుల విద్యాలయాలలో ఏర్పాటు చేయబడిన సహాయ కేంద్రం ద్వారా దరఖాస్తులు సమర్పించవలయును.
- దరఖాస్తు చేయుటకు ఎటువంటి రుసుము చెల్లించనవసరం లేదు.
- ఆన్ లైన్ దరఖాస్తులో విద్యార్థి 5వ తరగతిలో చేరుటకు ఎంచుకున్న పాఠశాల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి.
- ఒకసారి దరఖాస్తు ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసిన తరువాత ఎటువంటి మార్పులకు అవకాశము ఉండదు.

IV) **<u>ఎంపిక విధానము</u>**:

2024-25 విద్యాసంవత్సరమునకు Dr.B.R.అంబేడ్కర్ గురుకుల విద్యాలయాల్లో ప్రవేశము కొరకు దరఖాస్తు చేసుకొన్న బాలురు మరియు బాలికలకు ప్రవేశ పరీక్ష తేదీ **10.03.2024** న **10.00 AM నుండి 12.00 noon** వరకు నిర్వహించి అందులో వారు సాధించిన మార్కులు ఆధారంగా అంబేడ్కర్ గురుకుల విద్యాలయాలలో సీట్లు కేటాయించడము జరుగుతుంది.

V) ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అంబేడ్కర్ గురుకుల విద్యాలయముల వివరములు (Annexure- A) మరియు జిల్లా సమన్వయ అధికారుల ఫోన్ నంబర్లు (Annexure – B) మరియు ఇతర వివరములు (Annexure –C) నందు తెలుపబడినవి.

**కార్యదర్శి**
**ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ**
**గురుకుల విద్యాలయాల సంస్థ**